# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 367 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.13.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





**రేపు 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం**

# గవర్నర్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి, భేటీ అయ్యా రు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు హైదరా బాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్త తల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థి తులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యం లో ఈ భేటీ రాజకీయం గానూ ఉత్కంఠగా మారింది.

# రక్షణ సిబ్బందికి ఆస్తి పన్ను మినహాయింపుపవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 12

నుంచి భారత రక్షణ దళాల్లో పనిచేసే సిబ్బందికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయం తీసుకున్నట్లు డి వై సి ఎం పవన్ తెలిపారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, పారామిలిటరీ, సి ఆర్ పి ఎఫ్ సిబ్బందికి ఇంటి పన్నును మినహాయిస్తున్నట్లులో ప్రకటించారు. ఉ ద్యోగి/వారి భాగస్వామి/సంయుక్తంగా పంచాయతీ పరిధిలో ఉన్న ఒక ఇంటికి ఇది వర్తిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు సరిహద్దుల్లో పనిచేసే వారికి, రిటైర్డ్ సిబ్బందికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేదన్నారు.

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ– శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్‌పై ఈటల బూతులు కాంగ్రెస్ ఫైర్ !

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

ఈటల రాజేందర్‌కు కోపం వచ్చింది. ఆ కోపం ఎవరి మీదో కానీ ప్రతిపక్ష నేతగా హక్కు ఉందని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని తిట్టేశారు. నిజంగానే తిట్టేశారు. ఇప్పుడు రాజకీయాల్లో విమర్శలు, తిట్లకు పెద్దగా తేడా లేకపోయింది. ఆ గీత కనిపించకుండా రాజకీయంగా విమర్శించుకుం టున్నారు. కానీ ఈటల మాత్రం రేవంత్ రెడ్డి విషయంలో విమర్శలకు, తిట్లకు గీత స్పష్టంగా కనిపించేలా బూతులందుకున్నారు. వీలైనంత సౌమ్యంగా ఉండే ఈటల రాజేందర్ లో ఇంత ఫ్రస్ట్రేషన్ ఎందుకు వచ్చిందో కానీ ఆయన నోటి వెంట ముఖ్యమంత్రిపై వచ్చిన మాటలు కాంగ్రెస్ నేతలకు చురుకుపుట్టించాయి. దీంతో ఆయన ఇంటిని యూత్ కాంగ్రెస్ నేతలు ముట్టడించారు. అయినా ఈటల రాజేందర్ ఏ మాత్రం తగ్గలేదు. ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేతలంతా విరుచుకుపడుతున్నారు. తాము ఒక్క విజిల్ వేస్తే చాలని ఈటలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో చేతకాని, దద్దమ్మ మంత్రులుగా ఉన్న మీకు సీఎం రేవంత్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ నుంచి తన్ని తరిమేస్తే బీజేపీలోకి వెళ్లారు..ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రాకపోవడంతో మళ్లీ బీఆర్ఎస్ వైపు ఈటల చూస్తున్నారని అందుకే రేవంత్ రెడ్డిని తిడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ చామల కిరణ్



కుమార్ రెడ్డితో పాటు జగ్గారెడ్డి కూడా ఈటలపై మండిపడ్డారు. తాము తిరిగి తిడితే తట్టుకోలేరని హెచ్చరించారు. ఈటెల రాజేంద్ర మీరు కమ్యూనిస్టు భావాజాలం ఉండి బీజేపీలోకి వెళ్లారని.. బీజేపీలో లెఫ్ట్ వింగ్ నుంచి రైట్ వింగ్‌కు పోవడం వల్ల మీ మెదడు దొబ్బినట్లు ఉందని చామల కిరణ్ మండిపడ్డారు. ఏదో అధ్యక్ష పదవి ఇస్తారని రాష్ట్రాన్ని ఎలగబెట్టి సీఎం అవుదామని పిచ్చి ఆలోచన నడవడం లేదు ..బీజేపీ సీనియర్ నాయకులు మిమ్మల్ని ముందుకు వెళ్లనివ్వడం లేదన్నారు. మీ సమస్య అంతా బీజేపీ పార్టీలో ఉంది.. సీఎం రేవంత్ రెడ్డిని తిడితే పదవులు వస్తాయని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఎందుకు రేవంత్ రెడ్డిపై ఇలాంటి విమర్శలు చేశారో కానీ ఇప్పుడు కాంగ్రెస్ నేతలంతా ఆయనపై ఫైర్ అవుతున్నారు.

# హైదరాబాద్ మెట్రో కు హార్వర్డ్ యూనివర్సిటీ గుర్తింపు

## ప్రపంచంలో అతిపెద్ద పీపీపీ ప్రాజెక్ట్ గా బిజినెస్ రివ్యూ జర్నల్‌లో పబ్లిష్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) ప్రాజెక్టుకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో ఒకటైన హార్వర్డ్ యూనివర్సిటీ ఈ ప్రాజెక్ట్‌ను కేస్ స్టడీగా ఎంచుకొని, తమ హార్వర్డ్ బిజినెస్ రివ్యూ అనే జర్నల్‌లో "హైదరాబాద్ మెట్రో – ఆలోచన నుంచి అమలువరకు: పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్‌లో ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్ట్" అనే హెడ్డింగ్ తో రీసెర్చ్ పేపర్ ను పబ్లిష్ చేసింది. ఈ ప్రాజెక్ట్ మొదలైనప్పటి నుంచి ల్యాండ్ అక్విజిషన్ ఇష్యూస్, మేటాస్ కంపెనీ ఫెయిల్ అవ్వడం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో రాజకీయ అస్థిరత, ప్రజల నిరసనలు, ఆర్థిక ఇబ్బందులు, వివిధ డిపార్ట్‌మెంట్ల నుంచి అప్రూవల్స్ తీసుకోవడంలో ఎదురైన ఆటంకాలు ఇలా అనేక సవాళ్లను ఈ రిపోర్టులో చర్చించారు. అయినప్పటికీ, మెట్రో వ్యూహాత్మక నాయకత్వం, స్ట్రాటజిక్ ప్లానింగ్, బోల్డ్ డెసిషన్స్‌తో 2017 నాటికి ఫస్ట్ ఫేజ్ ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తిచేశారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గింది హైదరాబాద్ మెట్రో రైల్ ప్రపంచంలోనే అతిపెద్ద పీపీపీ మెట్రో ప్రాజెక్ట్‌గా నిలిచి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో ఆదర్శంగా నిలిచిందని హార్వర్డ్ రిపోర్ట్ పేర్కొంది. మెట్రో ఎండీ ఎన్వీఎస్ఎస్ రెడ్డి స్ట్రాటజిక్ విజన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ ప్రాజెక్ట్‌ను అద్భుతంగా నడిపించారని తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గిందని, కాలుష్యం




కంట్రోల్ అయ్యిందని, ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం లభించిందని చెప్పింది. అలాగే, స్టేషన్ల చుట్టూ కమర్షియల్ డెవలప్‌మెంట్ జరిగి, ఆర్థిక వృద్ధి కూడా సాధ్యమైందని, ఇంతకు ముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ), స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలు కూడా హెచ్ఎమ్ఆర్ సక్సెస్ స్టోరీని తమ రివ్యూ రీసెర్చ్ పేపర్లుగా ప్రచురించాయి. తాజాగా, హార్వర్డ్ కూడా ఈ జాబితాలో చేరడంతో, హైదరాబాద్ మెట్రో రైల్ గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లలో రికార్డ్ క్రియేట్ చేసింది.

# ల్యాండ్ పూలింగులో ప్లాట్ల కేటాయింపు ఇక కమిషనర్ ఇష్టం

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని ప్రాంతంలో కొత్తగా భూములు సమీకరించాలని ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం పూలింగ్ చట్టంలో కీలక సవరణ చేసింది. ఇప్పటి వరకూ రైతులకు తిరిగి ఇచ్చే ప్లాట్లను లాటరీ పద్ధతిలో కేటాయిస్తుండగా, తాజా సవరణలో కమిషనర్ ఇష్టానికి వదిలివేసింది. ఈ మేరకు జారీ చేసిన ఉ త్తర్వులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. అథారిటీ చట్టం రూల్‌లో పేర్కొన్న షెడ్యూల్ 11(1)(ఐ)(సి) ప్రకారం ఇప్పటి వరకూ పూలింగు చట్టం కింద ప్లాట్లను పూర్తి లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించాల్సి ఉంది. కొత్తగా చేసిన సవరణ ప్రకారం ప్లాట్ల కేటాయింపును లాటరీ లేదా పారదర్శకతతో కూడిన ఇంకేపద్ధతినైనా ప్రభుత్వం లేదా సిఆర్‌డిఏ కమిషనర్ నిర్ణయం మేరకు చేయొచ్చని సవరించారు. పూలింగు చట్టం తెచ్చిన సమయంలో సిఆర్‌డిఏ చట్టంలో ఛాప్టర్ ఏడులో సెక్షన్ 48(5)(సి)(ప్లాట్ల పునర్నిర్మాణం) కింద లాటరీ పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించారు. దీనికోసం 2016లో అథారిటీలో 36వ నెంబరుతో తీర్మానం చేశారు.

# యుద్ధం అంటే రొమాంటిక్ కాదు ఆర్మీ మాజీ చీఫ్ కీలక వ్యాఖ్యలు


ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

మే 12 యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదన్న జనరల్ మనోజ్ నరవణె ఎన్నో కుటుంబాలు ప్రియమైన వారిని కోల్పోవాల్సి ఉంటుందని వ్యాఖ్య సరిహద్దుల్లో నివసించే వారి పరిస్థితి దారుణంగా ఉంటుందన్న మాజీ ఆర్మీ చీఫ్ యుద్ధం అనివార్యమైతే తప్ప, అది చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలని సూచన భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని ఆయన స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా




సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జనరల్ నరవణె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యుద్ధం లేదా హింస అనేవి మనం ఆశ్రయించాల్సిన చివరి మార్గాలు కావాలి. అందుకే మన ప్రధానమంత్రి 'ఇది యుద్ధాల యుగం కాదు' అని అన్నారు. అవివేకులైన కొందరు మనపై యుద్ధాన్ని రుద్దినా, మనం దానిని ప్రోత్సహించకూడదు"

## సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే నివాసంలో మక్తల్ పట్టణానికి చెందిన పసుల సుకన్య. 20000, కొల్పూర్ మహేశ్వరి 29000,వాణిశ్రీ 22000, షేక్ జహంగీర్. 32000. లకు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా "వాకిటి శ్రీహరి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షులు పలుకూరి రవికుమార్ , డైరెక్టర్స్ ఫయాజ్, శాలం బీన్ ఉమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి నారాయణ బోయ నరసింహ, బిస్కెట్ నాగరాజు, శంషొద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎండలతో జాగ్రత్తరాష్ట్రంలో వడదెబ్బతో నలుగురు మృతి



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12**

ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన బడుగుల పిచ్చయ్య (63) అనే వ్యక్తి కూలి పనికి వెళ్లి ఎండ తీవ్రత తట్టుకోలేక వడదెబ్బతో మృతి ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం పొలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన పొడుగు శేషగిరి (35) అనే వ్యక్తి వాడెదబ్బతో అస్వస్థతకు గురై మృతి కొమరంభీం జిల్లా పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన మానేపల్లి గొంతయ్య (19) అనే రైతు పొలంలో పనులు చేస్తుండగా వడదెబ్బతో మృతి మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతంపల్లి గ్రామానికి చెందిన దుర్గం బాలయ్య (49) అనే వ్యక్తి కూలి పనులకు వెళ్లి వడదెబ్బ తగలడంతో మృతి

## రాజీవ్ యువ వికాసం అర్హులను ఎంపిక చేసిన జాబితాలను సంబంధిత శాఖల అధికారుల లాగిన్ లోకి పంపాలని రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబశివరావు తెలిపారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 12,నివాస్ న్యూస్ ప్రతినిధి: రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి అర్హులను ఎంపిక చేసిన జాబితాలను సంబంధిత శాఖల అధికారుల లాగిన్ లోకి పంపాలని రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబశివరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లోరాజీవ్ యువ వికాస పథకం అమలు పై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలను కన్వీనర్ అందించారు. ఆన్ లైన్ లోని ఎక్సెల్ స్ప్రెడ్ షీట్ లో ఏరోజుకారోజు వెరిఫికేషన్, పెండింగ్ వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. 50 వేల నుండి లక్ష వరకు దరఖాస్తు దారులకు సిబిల్ వెరిఫికేషన్ అవసరం లేనందున ముందుగా వాటిని పరిశీలించి బ్యాంక్ ల ద్వారా సెలెక్ట్ లిస్టును తెప్పించుకొని, కార్పొరేషన్ లాగిన్ లోకి పంపాలన్నారు. దరఖాస్తుదారుల ఎంపిక విషయంలో సంబంధిత అధికారుల మానిటరింగ్ తప్పనిసరి అని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దరఖాస్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, జిల్లా ఉపాధిశాఖాధికారి రాధిక, మత్స శాఖాధికారి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

**శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారి దేవస్థానం, మాగనూర్**



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండలం. ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న మాగనూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి నూతన కళ్యాణమండపంలో అధిష్టింపజేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారికి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నేడు విచారణకు సినీ హీరో మహేష్ బాబు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12**

సాయి సూర్య డెవలపర్స్ కేసు లో టాలీవుడ్ సినీ హీరో మహేష్ బాబు,కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మరోసారి నోటీసులు ఇచ్చింది. సోమవారం విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇచ్చింది. గత నెల ఏప్రిల్ 28న విచారణకు హాజరు కావలసిందిగా మొదట నోటీసులు ఇచ్చింది. అయితే మహేష్ బాబు షూటింగ్‌లో బిజీగా ఉన్న కారణంగా ఈడీ అధికారు లను సమయం కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు.. మే 12న సోమవారం విచారణకు హాజరు కావాల్సిందిగా అధికారులు పేర్కొన్నారు.అయితే ఈ రోజు మహేష్ బాబు విచారణకు హాజరు అవుతారా?లేదా? అన్నదానిపై ఉత్కంఠత నెలకొంది. మహేష్ బాబు సాయి సూర్య డెవలపర్స్ బ్రాండ్ ప్రమోషన్ చేశారు. అందు కు రెమ్యూనరేషన్ రూ. 5.9 కోట్లు తీసుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులను మర్యాదాపూర్వకముగా కలిసిన జాతీయ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.మధుకర్.




**నివాస్ న్యూస్ పాల్వంచ**

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల సత్వరమే స్పందించి పరిష్కరించే దిశగా దూసుకుపోతున్న కమిషన్ చైర్మన్ మరియు సభ్యులకు మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ గారిని శాలువాతో సత్కరించి తెలంగాణాలోని ఎస్సీ ఎస్టీ ఇంజనీరింగ్ ఉద్యోగుల పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషన్ సభ్యులు రేణుకుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తముగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడిన తక్షణమే కమిషన్ దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి అన్నివేళలా సిద్ధముగా ఉన్నామని తెలిపారు.


## మారని పాకిస్థాన్ తీరు. భారత్ పై మళ్లీ డ్రోన్లతో దాడికి యత్నం

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12 మరోసారి కాల్పుల విరమణ అవగాహన ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ జమ్ముకశ్మీర్ సాంబా సెక్టార్లో పాక్ నుంచి దూసుకు వచ్చిన డ్రోన్లు ఆ డ్రోన్లను కుప్పకూల్చిన భారత క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రస్తుతం సాంబా సెక్టార్లో బ్లాక్ అవుట్‌ను అమలు చేస్తున్న అధికారులు.





## కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మరియు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్...

హనుమకొండ జిల్లా మే,12 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మరియు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజ కార్యక్రమం చేయించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్ పోరిక ధరణి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో పూజారి చే ప్రత్యేక పూజ చేయించుకోవడం జరిగింది సహకరించిన గుడి చైర్మన్ లకు పూజారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది లావుడియా పల్లవి రాజు నాయక్ లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు జర్నలిస్ట్...



## శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు మంగపేట మండల నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12**

సోమవారం రోజు మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక ఈ సందర్భగా మాట్లాడుతూ ఈ నెల 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దృశ్య అన్ని సౌకర్యాలు కల్పించామని పారిశుద్ధ్యం, త్రాగునీటి పై పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకున్నాం పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టామ్ అని పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగించాలని భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడకుండా దర్శనం కోసం క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి మండల అధికారులు ఆలయ పూజారులతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతంగా నిర్మించిన రామాలయం గుడిని ప్రారంభించిన తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క





మంగపేట మండలం ప్రత్తినిది నివాస్ న్యూస్ మే 12 సోమవారంరోజు ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామములో మితంగా నిర్మించిన రామాలయం గుడి ని ప్రారంభించిన మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములవారి దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని అదే విధంగా ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉండాలని రాష్ట్ర ప్రజలలు పచ్చని పంట పొలాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాముల వారిని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మావోయిస్టుల మరో దారుణం వెలుగులోకి వచ్చింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

మరుద్వాక పోలీస్ స్టేషన్ ఉసూర్ నివాసి నాగ భండారిని గుర్తు తెలియని మావోయిస్టులు హత్య చేశారు. మరణించిన నాగ భండారి లింగాపూర్ సమీపంలో హత్యకు గురయ్యాడు. అతను నాగ సాంప్రదాయ పూజలో పాల్గొనడానికి తన గ్రామమైన మరుద్వాకకు వెళ్ళాడు. గుర్తు తెలియని మావోయిస్టులు అతన్ని ఎక్కడ హత్య చేశారు? గత సంవత్సరం, నాగ సోదరుడు తిరుపతి భండారిని కూడా ఉసూర్‌లో గుర్తు తెలియని మావోయిస్టులు చంపారు.


# కేంద్రం చేతిలోకి ఉపాధి పథకం స్టీరింగ్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకునేందుకు కేంద్రం 'యుక్తధార' అనే కొత్త యాప్ తీసుకువచ్చింది. ఇప్పటి వరకు రాష్ట్రాల ఆధ్వర్యంలో సాగిన పనుల నిర్వహణను ఇకపై కేంద్రమే పర్యవేక్షించనుంది. పనుల ఎంపిక, అంచనాలు, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ యాప్ ద్వారా నడిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మార్పుతో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర నామమాత్రంగా మారనుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్లు, కాలువలు, నిర్మాణ పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి నివారణ పేరుతో రాష్ట్రాల హక్కులను కేంద్రీకరిస్తుందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

# అణ్వాయుధ దేశం యొక్క వైమానిక స్థావరాలపై బాంబు దాడి చేసిన ఏకైక దేశంగా భారత్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

అన్న వాయిదా దేశం యొక్క వైమానిక సవరలపై బాంబు దాడి చేసిన ఏకైక భారతదేశం నిలిచింది. ఒకటి లేదా రెండు కాదు, 12 పాకి పి ఏ ఎఫ్ వైమానిక స్థావరాలపై బాంబు దాడి చేసి, దాడి మరియు రక్షణ సామర్థ్యాలను దెబ్బతీసింది.

# జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 :రాజోలు నియోజకవర్గం పోదాలడ గ్రామంలో శ్రీ వణువులమ్మ వెంకలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జనసేన పార్టీ పొదలాడ ఉచితంగా టి , కూలింగ్ వాటర్, భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరిగినీడి వెంకటేశ్వరరావు సిరిగినీడి బాబ్జి కాంగ్రేగుల నారాయణమూర్తి నార్ని త్రిమూర్తులు , మేడి చర్ల సతీష్ పార్టీ సత్యనారాయణ పోతురాజు రాధాకృష్ణ పంచదార చినబాబు జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలందరూ కూడా జనసేన పార్టీ మీద హర్షం వ్యక్తం చేశారు.


# నేటి నుంచి అందుబాటులో ఈఏపీ సెట్ హాల్‌టికెట్లు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 12

ఏపీ ఈఏపీ సెట్–2025కు సంబంధించిన హాల్‌టికెట్లను సోమవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 19 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సెట్ వెబ్‌సైట్ లేదా రాష్ట్ర ప్రభుత్వ వాట్సప్ గవర్నెన్స్ నంబర్: 95523 00009 ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చు. సందేహాలకు 0884–2359599, 2342499 నంబర్లకు సంప్రదించవచ్చు. కాగా, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు కలిపి మొత్తం 3,61,299 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం.. ఎలన్ మస్క్‌పై సంచలన కామెంట్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదంలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం 9 లక్షల కోట్ల రూపాయలు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు. కాగా, ప్రపంచంలో అత్యంత ధనవంతుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్ (ఎలా ఉన్నావ్)పై ఇటీవల బిల్‌గేట్స్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అమెరికా పలు పేద దేశాలకు అందించే సహాయంలో మస్క్ కోత విధించిన సంగతి తెలిసిందే. ఎలన్ మస్క్ నిర్ణయం వల్ల పేద దేశాల్లో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతోందని బిల్‌గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గేట్స్ ఫౌండేషన్‌ను బిల్‌గేట్స్, మిలిందా 2000 సంవత్సరంలో స్థాపించారు. గేట్స్ ఫౌండేషన్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఛారిటబుల్ ట్రస్ట్.

# ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరైన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల పేర్లు ఇవే!



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

ఆపరేషన్ 'సిందూర్'లో 100 మంది టెర్రరిస్టులు మృతి చెందారు. ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ ఆర్మీ ఉన్నతాధికారులు హాజరై, ఆ దేశ పతాకం కప్పారు. లెఫ్టినెంట్ జనరల్ ఫయ్యాజ్ హుసేన్ షా, ఇమ్రాన్ సర్తాజ్, మహ్మద్ ఫరా?న్ షబ్బీర్, ఉస్మాన్ అన్వర్, మాలిక్ సోహైబ్ అహ్మద్ భెర్త్ అంత్యక్రియల్లో పాల్గొన్నట్లు భారత్ విదేశాంగ తెలిపింది. తొలుత తాము పాల్గొనలేదని పాక్ బుకాయించినా ఫొటోలు విడుదల చేసేసరికి కిమ్మనకుండా ఉండిపోయింది.

# దేశవ్యాప్తంగా మళ్లీ తెరుచుకున్న 32 విమానాశ్రయాలు



Airports Authority of India

Press Release

New Delhi 12 May 2025: Attention Flyers; reference notice issued for temporary closure of 32 Airports for civil Aircraft operations till 05:29 hrs of 15 May 2025.It is informed that these Airports are now available for civil Aircraft operations with immediate effect.

It is recommended for travellers to check flight status directly with Airlines and monitor Airline's websites for regular updates.

Issued by Corporate Communications Directorate, AAI
For details please contact: Corporate Communication Department 011-20818228
Press Release No. 3/2025-26

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12 భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల దృష్ట్యా గత వారం ఉత్తర, పశ్చిమ భారత్‌లో పౌర విమాన సర్వీసులను నిలిపివేత పౌరవిమాన సర్వీసులు వెంటనే అందుబాటులోకి వస్తాయని తెలిపిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కాల్పుల విరమణ కారణంగా పరిస్థితులు మెరుగుపడటంతో ప్రారంభమైన రాకపోకలు.

# ఘోరంఇద్దరు బావమర్దులను ఒకేసారి త్రిశూలంతో పొడిచి హత్య చేసిన బావ!

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 12

దంపతుల మధ్య చెలరేగిన ఘర్షణ ఇద్దరు నిండు ప్రాణాలు తీసింది. తమ అక్కతో గొడవ పడుతున్నాడని.. బావపై ఇద్దరు బావమర్దులు గొడవకు దిగారు. అది పెద్ద ఘర్షణగా మారింది. చివరికి ఆ బావ, తన ఇద్దరు బావమర్దులను హత్య చేశాడు. ఈ దారుణ ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే విధి మండలం చింతపల్లి క్యాంపులో చోటు చేసుకుంది. కిముడు కృష్ణ, కిముడు రాజులను వాళ్ల బావ గెన్ను ఒకేసారి ఇద్దరినీ శూలంతో పొడిచి హత్య చేశాడు. ఈ ఘర్షణను అడ్డుకోబోయిన మరో వ్యక్తికి కూడా గాయాలు అయ్యాయి. మృతదేహాలను పోస్టుమర్టం నిమిత్తం సీలేరు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి కేజీహెచ్‌లో చికిత్స



పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసుల విచారణ లో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# టెస్ట్ మ్యాచ్ లకు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12

భారత టెస్ట్ క్రికెట్‌లో ఒక శకం ముగిసిందని చెప్పవచ్చు. దీనికి కారణం స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడమే. మే 7న రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు తెలపగా, నేడు విరాట్ కోహ్లీ కూడా సైనింగ్ ఆఫ్.. అంటూ సోషల్ మీడియా వేదికాగా భారత టెస్ట్ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. టీమిండియాను ముందుం డి నడిపించిన ఇద్దరు దిగ్గజాలు వారంలోపే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటిం చడంతో క్రికెట్ అభిమాను లు తీవ్ర నిరాశకు లోనవు తున్నారు. వీరిద్దరి నిర్ణయా లు భారత క్రికెట్‌లో ఒక కొత్త శకానికి నాంది పలికాయి. ఇకపోతే, విరాట్ కోహ్లీ 2015 నుండి 2022 వరకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా 68 మ్యాచ్‌లకు నాయకత్వం వహించారు. ఈ సమయంలో భారత్ 40 మ్యాచ్‌లను గెలిచింది. 17 మ్యాచ్‌లను ఓడింది. అలాగే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ గణాంకాలు కోహ్లీని భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంత మైన కెప్టెన్‌గా నిలబెట్టాయి. అంతర్జాతీయ స్థాయిలో టెస్ట్ కెప్టెన్సీలో అతని 40 విజయాలు గ్రేమ్ స్మిత్ (53), రికీ పాంటింగ్ (48), స్టీవ్ వా (41) తర్వాత నాల్గవ స్థానంలో నిలబెట్టాయి. కోహ్లీ నాయకత్వంలో, భారత్ 2018–19లో ఆస్ట్రేలియాలో తొలి టెస్ట్ సిరీస్ విజయాన్ని సాధిం చింది. అలాగే, 2021లో ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరుకుంది. అతని నాయకత్వంలో, భారత్ 42 నెలల పాటు టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానంలో నిలిచింది. కోహ్లీ కెప్టెన్సీలో 54.80 సగటుతో 5864 పరుగులు సాధించారు. అతను కెప్టెన్‌గా 20 శతకాలు సాధించి, భారత టెస్ట్ కెప్టెన్సీ చరిత్రలో అత్యధిక శతకాలు చేసిన ఆటగాడి గా నిలిచారు. 2022లో కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ, అతనినాయకత్వం భారత టెస్ట్ క్రికెట్‌లో



ఓ మైలురాయిగా నిలిచింది. ఇక రోహిత్ విషయానికి వస్తే.. 2022లో విరాట్ కోహ్లీ రాజీనామా చేసిన తర్వాత, రోహిత్ శర్మ భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గానియమితుల య్యారు. ఆయన 24 టెస్ట్ మ్యాచ్‌లకు నాయకత్వం వహించగా.. ఇందులో 12 విజయాలు, 9 ఓటములు, 3 డ్రా మ్యాచ్‌లు ఉన్నాయి. రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌ను 61 మ్యాచ్‌లు ఆడి, 4,301 పరుగులు చేసి, సగటు 40.57తో ముగించారు. రోహిత్ కెప్టెన్ గా కొనసాగిన సమయంలో రెండు సార్లు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ కు చేరుకున్న విజయం సాధించలేకపో యారు. ఇక వీరిద్దరి వీడ్కోలుతో, భారత టెస్ట్ క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. ఇకపై భారత టెస్ట్ క్రికెట్ ను జస్ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు జట్టు ను ముందుకు నడిపించేం దుకు సిద్ధంగా ఉన్నారు. భవిష్యత్తులో, ఈ యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆశిద్దాం.

# ఈనెల 15 నుంచి ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ?

అమరావతి నివాస్ న్యూస్ మే 12

ఆంధ్రప్రదేశ్ కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యా యుల బదిలీలకు సంబంధించిన ప్రక్రియపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి ఈ ప్రాసెస్ నిర్వహించనున్నారు. ఈనెల 15 నుంచి ఆన్ లైన్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సర్వీసుకు ప్రామాణిక తేదీగా మే31ని నిర్ణయిం చింది. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీల ఉత్తర్వులను ప్రభుత్వం త్వరలో విడు దల చేయనుంది. తొలుత ప్రధానోపాధ్యా యులకు బదిలీలు చేస్తారు. దీంతో ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్ల కు పదోన్నతులు కల్పిస్తారు. తర్వాత మిగతా ప్రక్రియ ఉంటుంది. స్కూల్ అసి స్టెంట్ పోస్టుల అవసరాల మేరకు సెంకడరీ గ్రేడ్ టీచర్ల పదోన్నతులు కల్పిస్తారు. ఎస్జీటీలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యులుగా పదోన్నతులు కల్పిస్తారు. కొంతమంది సబ్జెక్టు టీచర్లకూ ఆదర్శ పాఠశాలల హెచ్‌ఎంలుగా అవకాశం ఇవ్వనున్నారు. బదిలీల చట్టంను సవాల్ చేస్తూ కొంతమంది అంధ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కోర్టు స్టేటస్ కో విధించింది. దీంతో ఆ పోస్టులను మినహాయించి బదిలీల ప్రక్రియ చేపట్టాలని విద్యాశాఖ భావిస్తోంది. అయితే, ఐచ్ఛికాలు పెట్టుకునేందుకు మాత్రం వారికి అవకాశం కల్పించ నున్నట్లు సమాచారం. కోర్టు తీర్పునకు లోబడి ఆ తరువాత అంధ ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించినట్లు తెలిసింది. మరోవైపు విడాకులు తీసుకున్న




వారికి బదిలీల్లో ప్రాధాన్య పాయింట్లు ఇవ్వలేదని మరికొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. దీనిపై ఇంత వరకు ఎలాంటి ఆదేశాలూ రాలేదు. ఉమ్మడి జిల్లాల వారీగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను విద్యాశాఖ సిద్ధం చేసింది. గత ప్రభుత్వంలో తీసు కొచ్చిన జీవో –117కు ప్రత్యామ్నాయంగా ఇప్పటికే పోస్టుల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేశారు. బదిలీలను ఆన్ లైన్ లోనే నిర్వహిస్తారు. మే31 నాటికి ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు, అయిదేళ్ల సర్వీసు పూర్తయిన హెచ్‌ఎంలకు తప్పనిసరిగా బదిలీ ఉంటుంది. రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారూ దరఖాస్తు చేసు కోవచ్చు

# సూర్యాపేటలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డి ఎస్ పి ఇన్స్పెక్టర్

సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్

మే 12 సూర్యాపేట జిల్లాలో ఒక ఫిర్యాదు దారుడి పై నమోదైన కేసులు అతని అరెస్ట్ చేయకుండా కేవలం నోటి జారీ చేయడానికి అలాగే అతని స్కానింగ్ సెంటర్ ను నిరాడంబరంగా కొనసాగించేందుకు అధికారిక సహకారం చూపడానికి రూ.25 లక్షల రూపాయలని లంచంగా డిమాండ్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది ఈ ఘటనలో డిమాండ్ చేసిన మొత్తం 16 లక్షల వరకు తగ్గించి లంచం తీసుకుంటుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల కు చిక్కిన వారు సూర్యాపేట డివిజన్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పి) కె పార్థసారథి మరియు పట్టణ రక్షక నిలయం అధికారి (ఎస్. ఐ) పి వీర రాఘవులు ఈ ఘటనకు సంబంధించి అనూష అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు లంచం తీసుకునే అధికారులపై కఠిన చర్యలు



తీసుకుంటామని అధికార వర్గాలు స్పష్టం చేశాయి ప్రభుత్వ అధికారుల నుండి ఎవరికైనా లంచం కోరిన పరిస్థితులు ఎదురైతే ప్రజలు నిస్సకోచంగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ) ను సంప్రదించాలని సూచిస్తున్నారు

సంప్రదింపు మార్గాలు
టోల్ ఫ్రీ నెంబర్: 1064
వాట్సాప్: 9440446106
ఫేస్బుక్ Telangana ACB
ఎక్స్ ట్విట్టర్@Telangana ACB
వెబ్సైట్ #*acb.telangana gov.in


# ఘనంగాఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ లావు కృష్ణదేవరాయులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధిఅమరావతి మండలం యండ్రాయి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య తో కలిసి పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి చిహ్నమైన అన్న ఎన్టీ రామారావు విగ్రహం ఆవిష్కరించుకోవడంగర్వకారణమన్న ఎమ్మెల్యే.ఎన్టీ రామారావు ప్రజల కోసం రాజకీయ ప్రవేశం చేసి తెలుగు జాతి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్న ఎమ్మెల్యే.ఆయన ప్రవేశ పెట్టిన కిలో 2 రూపాయలు బియ్యం, పెన్షన్ ల పంపిణీ లాంటి పథకాలు ప్రజల హృదయాల్లో ఇప్పటికీ నిలిచిపోయాయన్న ఎమ్మెల్యే.నేడు ఆవిష్కరించిన విగ్రహం నిత్యం యువతకు, భవిష్యత్తు తరాలకు,నాయకత్వం అంటే ఏమిటో తెలియజేసే విధంగా ఉంటుందన్న ఎమ్మెల్యే. అందరూ కలిసికట్టుగా అన్న ఎన్టీ రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే.మహోన్నతమైన విగ్రహా విష్కరణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలుతెలిపినఎమ్మెల్యే.కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివ రెడ్డి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ నూర్జహాన్ , మండల పార్టీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పెద్ద కూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా జిల్లా అమరావతి మండలం మండెపూడి గ్రామ నాయకులు ముప్పవరపు శ్రీనివాస రావు కుమారుడి వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన వెంట తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మాలేపాటి సుబ్బానాయుడు కి ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా పదవి వచ్చినందుకు పలువురు ఆనందాన్ని వెల్లిబుచ్చారు.



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు ని దగదర్తి గ్రామంలోని వారి స్వగృహం నందు దగదర్తి మండలంలోని ఆయా పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాలేపాటి వంశాభిమానులు కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కి ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా పదవి వచ్చినందుకు గాను పలువురు ఆనందాన్ని వెల్లిబుచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తున్న రేషన్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీ చేస్తున్న మంచి కార్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మాలేపాటి రవీంద్రనాయుడు గారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం అక్కడకు విచ్చేసిన వారందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.


# అంతర్వేది శ్రీ లక్ష్మి నృసింహుని సేవలో హైకోర్ట్ జడ్జ్.....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి , మే 12: అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ జడ్జ్ మండవ కిరణ్మయి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదాశీర్వచనం అందించినారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ స్వామివారి చిత్రపటము, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఆర్ ఐ రామరాజు, కోర్టు సీనియర్ అసిస్టెంట్ ఎమ్ శ్రీను, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కూతురి పెళ్లికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రులు రాక

## అధికారికంగా షెడ్యూల్ విడుదల



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

మే 12 కళ్యాణదుర్గం శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు కూతురు చరిత ముత్తినేని రాజగోపాల్ తనయుడు రాహుల్ ఆదిత్య ల వివాహం ఈ నెల 16న అనంతపురం లో జరుతున్న విషయం విదితమే. ఈ వివాహ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రులు రానున్నారు. ఈ సందర్బంగా అయన షెడ్యూల్ కూడా అధికారికంగా వచ్చింది.

## పార్టీకి అంకిత భావంతో పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం అభినందనీయమన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుగుదేశం పార్టీకి నిబద్ధతతో, విశ్వాసంతో, సేవా దృక్పథంతో కృషిచేసిన వారికి నామినేటెడ్ పదవుల రూపంలో గౌరవం లభించటం హర్షణీయమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ వెంటే నిలబడి, ప్రజల్లో తెలుగుదేశం ఆశయాలను ముందుకు తీసుకెళ్లినవారికి సముచిత స్థానం కల్పించిన తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్న సంపాదించుకుందన్నారు. నామినేటెడ్ పదవులలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తూ 22 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించడం సంతోషకర మన్నారు.నామినేటెడ్ పదవులు కష్టపడినవారినిస్వార్ధ సేవలకు పార్టీఇచ్చినప్రాధాన్యతకునిదర్శనమన్నారు.కష్టపడి పనిచేసిన వారికి నెమినేటెడ్ పదవులు ఇవ్వడం పార్టీశ్రేణుల్లోనూతనఉత్తేజాన్నినింపుతుందన్నారు ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన ప్రతి ఒక్కరికి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# చట్ట ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలి

తాడేపల్లి రూరల్ :నివాస్ న్యూస్ ప్రతినిధి కనీస వేతన చట్ట ప్రకారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో సోమవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను కలిసి, మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు అవసరం

## - పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 12



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలైనా దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికీ సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు కాని దురదృష్టకరమైన పరిస్థితి కొనసాగుతుందని సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన నూతన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు ఒక వినతిపత్రాన్ని పంపినట్లు తెలిపారు. పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ు హైకోర్టులో ఓడిన ప్రజలు తమ హక్కుల కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలనుకుంటే, దిల్లీకి వేల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ఇది వారి ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోంది. సమయం, శ్రమ, ఖర్చు అన్నీ భారమవుతున్నాయి. ఈ క్రమంలో దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళతో పాటు ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల ప్రజలందరికీ అత్యంత సమీపంగా ఉన్న హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు. ఇటీవలి కాలంలో విద్యావంతుల సంఖ్య పెరగడంతో న్యాయ వ్యవస్థపై అవగాహన పెరిగింది. సుప్రీం కోర్టు, హైకోర్టుల తీర్పులపై నమ్మకం పెరిగింది. ఫలితంగా సివిల్, క్రిమినల్, సర్వీస్, రాజ్యాంగ సంబంధిత కేసులు గణనీయంగా పెరిగాయి. న్యాయాన్ని ఆశించి, న్యాయ పరిరక్షణ కోసం ప్రజలు సుప్రీం కోర్టు తలుపులు తడుతున్నారు. ఇది ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాలలో హైకోర్టు బెంచ్‌లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ములుగు జిల్లాలోని ఏటూరునాగారం ప్రాంతంలో నూతన జ్యుడీషియల్ కోర్టును ఏర్పాటు చేయాలని, నూగురు వెంకటాపురం మండలంలో ఆధునిక సబ్ జైలు నిర్మించాలని వినతిపత్రాల ద్వారా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మొత్తంగా, ఈ చర్యల ద్వారా న్యాయం సామాన్యుడి అంచుల్లోకి చేరే దిశగా ఒక పెద్ద అడుగు పడుతుందని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాసిల్దారు కార్యాలయము మరమ్మత్తులు చేయించండి మహాప్రభు






దగదర్తి నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలం దగదర్తి తాసిల్దార్ కార్యాలయం గత 30 సంవత్సరాలుగా నిర్మించడం జరిగినది ఆనాటి నుండి నేటి వరకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపడుతున్నారు ప్రస్తుతం స్లాబ్ పెచ్చుల కింద పడిపోతున్నాయి కార్యాలయముకు వచ్చే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ మరమ్మత్తులు జరిపించండి మహాప్రభు అంటూ అధికారులను కావలి ఎమ్మెల్యేను కావ్య కృష్ణారెడ్డిని కోరుతున్నారు ప్రజలు మొర అధికారులు ఆలకిస్తారో లేదో ఏమాత్రం స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి.

# టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించండి

## తెలుగు గంగ అధికారుల అభ్యంతరం తొలగిపోయింది

## టిటిడి ఈఓ శ్యామల రావు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు నివాస్ న్యూస్ ప్రతినిధి సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామల రావును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. సోమవారం ఉదయం తిరుపతిలోని టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని టిటిడి ఈఓ శ్యామలరావు, టిటిడి చీఫ్ ఇంజనీర్, ఎస్టేట్ ఆఫీసర్ లను కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అభ్యంతరం తెలిపిన తెలుగు గంగ అధికారులు సైతం తమ అభ్యంతరాన్ని ఉపసంహరించుకుంటూ అధికారికంగా లేఖ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కళ్యాణ మంటపానికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు టిటిడి ఉన్నతాధికారుల సమక్షంలో ఇప్పటికే భూమిని రెవిన్యూ, తెలుగు గంగ అధికారులతో జాయింట్ సర్వే చేసి పెగ్ మార్క్ కూడా ఇచ్చామన్నారు. టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తే తన ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి ఈఓ కు విన్నవించారు. తన విజ్ఞప్తికి టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

# నాలుగు కోట్ల తో రెండు వంతెనల నిర్మాణం.

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు, ఎంపీ హరీష్



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధిమే 12 :అమలాపురం అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం నుండి బొబ్బర్లంక రహదారి కిమీ 1/10 నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణం (ఈదరపల్లి వంతెన), ఈదరపల్లి బ్రిడ్జి నుండి ముక్కామల లాకు రహదారి కి మీ 2/2 నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణం. (నడిపూడి లకు వంతెన)కు నేతలు భూమి పూజ చేశారు. నాలుగు కోట్ల తో చేపట్టే ఈ పనులు రహదారులు, భవనాల శాఖ తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తోంది. మరో అయిదు వంతెన నిర్మాణం కుడా వచ్చే ఏడాది చెవడతామని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణం 63 అడుగులు వెడల్పు చేయడానికి 80 కోట్లు అవసరం. నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతాము అన్నారు.ఎంపీ హరీష్ మాట్లాడుతూ అమలాపురం అభివృద్ధి లో తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో మాధవి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, డిసిఎంఎస్ అధ్యక్షులు పెచ్చేట్టి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నివాస్ న్యూస్

మంగళవారం.13.05.2025

## ఎంపీని ఎమ్మెల్యేలు కలిసిన ఉప్పల శివ



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోనే మాగుంట లేఔట్ లో ఉన్న వి పి ఆర్ నివాసం నందు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసిన అన్నా రెడ్డిపాలెంటిడిపి నేత ఉప్పల శివకుమార్ మరియు టిడిపి నేతలు నెల్లూరులోని ఆయన నివాసలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల పార్టీలో చేరిన తోటి నాయకులకు పరిచయం చేశారు

## ఐకమత్యంగా వుండండి - గ్రామాభివృద్ధికి పాటుపడండి



ఇందుకూరుపేట నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పున్నూరు గ్రామ అభివృద్ధి కోసం చేయవలసిన పనుల గురించి ఆమె స్థానిక నాయకులతో చర్చించారు. పున్నూరు గ్రామంలో నిరుపయోగంగా వున్న దొరువును స్థానిక అవసరాల కోసం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతికి స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పున్నూరు – లేబూరు గ్రామస్థుల అభ్యర్ధన మేరకు అధ్వానంగా వున్న లింకు రోడ్డును అత్యవసర అవసరాల కోసం దాదాపు 5 లక్షలు వెచ్చించి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తాత్కాలికంగా నిర్మించామన్నారు. ఎంపి లాడ్స్ ద్వారా కానీ లేదా పంచాయతి రాజ్ నిధులు ద్వారా కానీ త్వరలోనే లేబూరు పున్నూరు రోడ్డును పూర్తి స్థాయిలో వేయడమే కాకుండా కల్వర్టు నిర్మాణం కూడా చేపట్టి వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా చేస్తానన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పున్నూరు – మూలపాడు వాసులు స్మశానం కోసం కొన్న భూమిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ నిధుల మంజూరుచేయిస్తానన్నారు. పున్నూరు, ఉపాధి హామీ పథకం భాగంగా ఆమె టెంకాయ మొక్కలను నాటి టెంకాయ చెట్లు పెంచే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు మూలపాడు, అంకమ్మ సత్రం, ఎస్సి, ఎస్టీ కాలనీలలో మీ 700 కొబ్బరి చెట్లు పెంచే కార్యక్రమాన్ని చేపడతామని 4 సంవత్సరాల తరువాత కొబ్బరి చెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అవసరాల కోసం వినియోగించుకునే వెసలుబాటు కల్పిస్తామన్నారు. గ్రామ నాయకులు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుంటేనే రాజకీయంగా మనుగడ సాధించగలరని సూచించారు. విభేదాలను పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి పాటు పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు హితోపదేశం చేశారు. అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇసుక, గ్రావెల్ ఏవైనా సరే అధికారుల అనుమతితో పగలు మాత్రమే తోలుకోవాలని ఆమె సూచించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరుకు తూట్లు పొడిచి తనకు చెడ్డ పేరు తేవద్దని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా టిడిపి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ చెంచుకిషోర్ యాదవ్, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు చంద్రమోహన్ రెడ్డి, చిట్టిబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ గడువు పొడిగించండి కాంగ్రెస్



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితిని 47 కు పెంచాలని, ప్రిపరేషన్ సమయం 45 రోజుల నుంచి 90 రోజులకు పెంచాలని సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీఈడీ, డిఈడి నూతనంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న అభ్యర్థులు టెట్, డీఎస్సీ రాయడానికి అవకాశం ఇవ్వాలని,ఎంతో ఆవేదనతో మొరపెట్టిన వారికి అవకాశం ఇవ్వకుండా, ప్రభుత్వం మొండి వైఖరితో 45 రోజుల్లో పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ పరీక్ష లక్షలాదిమంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ పూర్తిచేయాలని, పరీక్ష విడతల వారీగా కాకుండా ఆన్లైన్లో ఒకేసారి నిర్వహించాలని ఒకే జిల్లాకు ఒకే పేపర్ పెట్టాలని జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, రూరల్ నాయకులు మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఇయర్ వలె డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లావుద్దీన్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రెహమాన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

## వాకాటి చంద్ర వదన భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి :బీజేపీ నాయకులు వాకాటి నారాయణ రెడ్డి చిన్నమ్మ వాకాటి చంద్ర వదన ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గం చేనిగుంటలోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయాన్ని దర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు..

## సచివాలయం సిబ్బంది వివాహ కార్యక్రమంలో ఆశీర్వదించిన డి సి ఎం ఎస్



కొడవలూరు.నివాస్ న్యూస్ ప్రతినిధి మే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో ఉన్న స్వాగత్ కళ్యాణ మండపం నందు రాజుపాలెం గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ పానేటి ప్రసన్నకుమార్ / సౌమ్య ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ జిల్లా వైఎస్సార్ అధికారి ప్రతినిధి వీరి చలపతి రావు మరియు తదితరులు పాల్గొన్నారు

## టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 13 మే 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి లో ఈ రోజు 'నర్సింగ్ డే' సందర్భంగా కావలి పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి చేతుల మీదుగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

## వైభవంగా ప్రారంభమైన శ్రీగుండీ పార్వతీ అమ్మవారి తిరునాళ్ళు.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని రుద్ర భూమిలో వెలసియున్న శ్రీ గుండీ పార్వతి అమ్మవారి దేవాలయ నిర్మాణ పదవ వార్షికోత్సవం సోమ వారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ గుండి పార్వతి అమ్మవారి సేవా కాపు సంఘం సభ్యుల పర్యవేక్షణలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజ జరిపించారు మధ్యాహ్నం అమ్మవారి ఘటం కుండను ఊరేగింపుగా పసుపు బండ్లతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం ఆద్యంతం కనక తప్పెట్లు మేళ తాళాలతో భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పసుపు బండ్ల వెంట పాల్గొన్నారు.రెండవ రోజు మంగళవారం అమ్మవారి దేవస్థానం వద్ద విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మోకాళ్ళపై నిలబడి ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

పెద్దాపురం (కాకినాడ) :నివాస్ న్యూస్ ప్రతినిధి తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం సెంటర్లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘ నాయకులు సుంకర నాగేశ్వరరావు, కెవి రమణ, బి భద్రరావు, జి సతీష్, జి నాగేశ్వరరావు, వి భాస్కర్, ఎస్ సత్తిరాజు, డి రాజు, పి శ్రీను తదితరులు

## అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి గౌతమ బుద్ధుని 2569వ జయంతి



ఉలవపాడు మే 12 నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రపంచ మానవాళి దుఃఖ విమోచన మార్గ ప్రధాత, జ్ఞానజ్యోతి గౌతమ బుద్ధుని 2569 వ జయంతి కార్యక్రమము సోమవారం ఉలవపాడు అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ( ఏడిపిఎస్ ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తథాగత బుద్ధుని స్మృతికి పలు సంఘాలు నేతలు ధమ్మవందనాలు చేశారు. ఎడీపీయస్ బాధ్యులు డి. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రపంచంలోనే భారతదేశానికి చారిత్రక గుర్తింపు ,గౌరవాన్ని బుద్ధుడు,అతని ధర్మం వలన లభించిందనీ ,అందుకే మన నేతలు ప్రపంచంలో ఏ దేశమేగినా మాదేశం ప్రపంచానికి బుద్ధునీ, బౌద్ధాన్ని అందించిందని గొప్పగా చెప్పుకుంటారని, బుద్ధుని జ్ఞానోదయం పొందిన బీహార్ లోని బోధగయ లోని ఆరామాన్ని బుద్ధులకు అప్పగించాలనీ, అన్యమతస్థులైన బ్రాహ్మణ మహంతుల అధీనం నుండి విడిపించాలని గత సంవత్సరం కాలంగా బౌద్ధులు దీక్షలు చేస్తున్నారనీ కానీ అక్కడి ప్రభుత్వం , ఇతర మీడియా కనీసం స్పందన చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బోధగయలోని బుద్ధుని మందిరాన్ని బౌద్ధులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బి టి ఏ రాష్ట్ర నాయకులు బుద్ధుని త్రిసరణాలు, వందనం పాడి నివాళులర్పించారు. ఐఎఫ్టియు. రాష్ట్ర నాయకులు ఆర్.మోహన్ ప్రసంగిస్తూ వైదిక మతం తాలూకు వర్ణవ్యవస్థ, జంతుబలులు,బ్రాహ్మణాధిక్యతకు నిరసనగా ఆనాడు జైన ,బౌద్ధాలు ఆవిర్భవించాయనీ, బౌద్ధం భారతదేశంలోనే గాక అశోకచక్రవర్తి క్రృషి వలన ప్రపంచానికి విస్తరించిందనీ అన్నారు.సమాజంలో మనుషుల మధ్య ప్రేమ, శాంతి విలసిల్లాలని, అంతరాలు లేని సమాజంలో మనుషులంతా దుఃఖం లేకుండా ప్రజ్ఞ ,కరుణ ,శీలంలతో వర్ధిల్లాలని బుద్ధుడు బోధించారన్నారు.కానీ తర్వాత శృంగులూ ,గుప్తులూ కాలంలో బౌద్ధాన్ని తీవ్రంగా అణచివేయడం వలన, ఇతర దాడులు మూలంగా బౌద్ధం శిధిలాల రూపంలో భూస్థాపితం అయిందన్నారు. బోధనలు,సాహిత్యం దేశం దాటిపోయిందన్నారు. అందుకే గురజాడ అప్పారావు "బౌద్ధాన్ని సరిహద్దులు దాటించి ఈ దేశం ఆత్మహత్య చేసుకుందని" ఆవేదన చెందారని చెప్పారు. నేడు ప్రపంచం మొత్తం అశాంతి, అసమానతలూ, అసహనంతో అట్టుడికి పోతున్న సందర్భంలో బుద్ధుని బోధనలకు మరింత ప్రాసంగికత , అవసరం ఏర్పడిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వై కోటేశ్వరరావు, ముక్కు గోపీ, స్థానిక అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు గేరా ఇమ్మానియేలు, డి.దశరథ్, బి.కళాధర్, పి.హరిక్రృష్ణ, ఎం అరుణ్, చిరుతోటి కోటి , విద్యార్థులు ,యువకులు పాల్గోని జయప్రదం చేశారు.

## భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద 2569వ వైశాఖ బుద్ధ జయంతి వేడుకలు.






భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన జీవన విధానం పంచశీలను అనుసరించడం ద్వారానే సాధ్యమని ప్రబోధించిన గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను సోమవారం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండల కేంద్రంలో ఉన్న బౌద్ధ క్షేత్రం వద్ద ఎస్సీ,ఎస్టీ, ప్రజా సంఘాలు,బౌద్ధ సంఘాల నేతలు ఘనంగానిర్వహించారు. ముందుగా బౌద్ధ స్తూపం చుట్టూ బౌద్ధ నామస్మరణతో ప్రదక్షిణలు చేసి బుద్ధ భగవానుడు, నవబుద్ధుడుఅంబేద్కర్చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంనకు ది ఆది ఆంధ్ర నవబుద్ధిష్ట సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా విచ్చేసిన బోధి కంచర్ల కోటేశ్వరరావు ప్రసంగిస్తూ భారతదేశంలో భట్టిప్రోలు బౌద్ధ స్తూపం అతి పురాతనమైనదన్నారు. ఈ క్షేత్రం బహు విశిష్టత కలిగిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందినదన్నారు.ఆంధ్ర రాష్ట్రంలోని అమరావతి, నాగార్జునసాగర్ బౌద్ధ స్తూపాలకన్నా ముందే భట్టిప్రోలు స్తూపం నిర్మితమైందన్నారు. అట్టి స్థూపం యొక్క విశిష్టతను వినాశన కారులు అసభ్యకరమైనటువంటి పదాలతో సంబోధించి దాని పట్ల ఉన్నటువంటి గౌరవాన్ని ప్రజల్లో ఏహ్య భావాన్ని కల్పించడం శోచనీయమన్నారు. అంబేద్కర్ వాదులు అని చెప్పుకునేటువంటి ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి బౌద్ధులుగా మారాలని లేకుంటే భారత దేశంలో అంబేద్కర్ వాదులకు విలువలేదని పేర్కొన్నారు.మరో బోధి గుంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బౌద్ధ ధర్మాన్ని వ్యాప్తింపజేయటంలో రేపల్లె ప్రాంతానికి చెందిన గోవతోటి లాజరస్ చేసినకృషి ఎనలేనిదన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచి ధారా కిరణమయి మాట్లాడుతూ ప్రజలు సుఖదుఃఖాలను వీడి స్వేచ్ఛగా జీవించాలంటే బౌద్ధ మార్గం అనుసరణీయమన్నారు.మహిళల హక్కులు అంశాన్ని బౌద్ధ దర్మం నుండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్వీకరించిన విషయాన్ని గుర్తు చేశారు.గ్రామ సర్పంచ్ గా నాలుగు సంవత్సరాల నుండి బౌద్ధ క్షేత్రంలో జరిగేటువంటి బుద్ధ జయంతి వేడుకలలో పాలుపంచుకోవడం తన జన్మకు సార్ధకతను చేకూరుస్తుంద న్నారు.ఉన్న అతికొద్ది సమయంలో భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.దోవా రమేష్ రాంజీ,బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు దారం సాంబశివ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన మహనీయుల జయంతుల్లో బుద్ధ జయంతి లేకపోవడం బాధాకరమన్నారు. రాజధాని పేరును బౌద్ధం స్ఫురించేలా అమరావతిగా నామకరణ చేసినప్పటికీ నేటి వరకు ప్రభుత్వం బుద్ధ జయంతిని సెలవు దినంగా ప్రకటించలేదని 2026 న వచ్చే బుద్ధ జయంతి నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భట్టిప్రోలు బౌద్ధ స్తూపాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు రూపొందించిన ప్రణాళికలను సత్వరమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు బసవకోటేశ్వరరావు, యానాది మహానాడు రాష్ట్ర కన్వీనర్ పూరేటి మాణిక్యరావు,జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బర్రె కోటయ్య,రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు బడుగు గోపి,ఎస్సీ టీచర్స్ యూనియన్ రేపల్లె డివిజన్ నాయకులు దర్శి భాస్కరరావు,ది ఆది ఆంధ్ర నవబుద్ధిష్ట సొసైటీ కార్యవర్గ సభ్యులు జడా రవీంద్రబాబు,జాలాది మోజెస్,న్యాయవాది కొనకాల ప్రసాద్, దాసరి వెంకటేశ్వరరావు, తురిమెళ్ళ శ్రీధర్, పోతర్లంక శివ వెంకటేశ్వరరావు,నె రుసు వెంకటరావు నాయుడు,కర్రా బాబురావు,దోనెపాటిశాలిని,కనపర్తిఅనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి లో శాసన సభ్యులు కావ్యా కృష్ణారెడ్డి ప్రభుత్వం అధికారంలోకివచ్చి,కావలి ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించినమొట్టమొదటి అభివృద్ధి కార్యక్రమంగా రైతుపక్షపాతీగా కావలి నియోజకవర్గ రైతుసోదరులకు ( సంగం, దగదర్తి,బోగోలు, జలదంకి మండలాలు) 3.75 కోట్ల రూపాయలతో రైతు సోదరులకు సాగునీటికి ఇబ్బంది పడుతున్న రైతుల కోసం కావలి కాలువ 48 కిలోమీటర్ పూడికతీత పనులు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు రికార్డు స్థాయిలో 24 ప్రోక్లైన్ల ఏర్పాటుచేసి ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, రైతులు,నీటిసంఘ అధ్యక్షులు పర్యవేక్షన లో సకాలంలో పూర్తి చేసి తేది 14.05.2025 న ఉదయం గం 9:00 లకు సంగం హెడ్ రెగ్యులేటర్ దగ్గర కావలి కాలువకు మన కావలి శాసన సభ్యులు సాగునీటిని విడుదల చేయు చున్నారు పై కార్యక్రమంలో సంగం దగదర్తి ,బోగోలు, జలదంకి మండలాల రైతుసోదరులు,ప్రజలు, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి కోరారు

## బైక్‌ను ఢీకొట్టిన లారీ- మహిళ మృతి

చీరాల (బాపట్ల) : బైక్ పై ప్రయాణిస్తున్నవారిని వెనుక వైపు నుండి దూసుకువచ్చిన లారీ ఒక్కసారిగా ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన చీరాల ఒంగోలు 216 జాతీయ రహదారిలో చిన్నగంజాం మండలం ఎం3 రెస్టారెంట్ వద్ద సోమవారం జరిగింది. అందిన వివరాల మేరకు %ొ% వంట పని చేస్తున్న ఓ వ్యక్తి మరో మహిళ బైక్ పై చిన్నగంజం నుండి చీరాలకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న లారీ అతివేగంగా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనాన్ని క్రాస్ చేస్తూ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వాహనం నడుపుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, చినగంజం తాసిల్దార్ ప్రభాకర్ రావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రగాయాలతో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు హైవే అంబులెన్సు ద్వారా తరలించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు.

# కావలి మాజీ ఎమ్మెల్యే బాగోతాన్ని బట్టబయలు చేసిన సుకుమార్ రెడ్డి

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 సోమవారం : అమృత్ పైలాన్ కూల్చి వేసింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అని సుకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు కావలి అమృత్ పైలాన్ కూల్చివేత కేసులో అప్రూవల్ గా మారతానంటున్న మాజీ ఏ ఎం సి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కమ్మ సామాజిక వర్గంపై ఈర్ష తోనే పైలాన్ కూల్చివేశారని ఆరోపించారు... పైలాన్ కూల్చివేతలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఆయన తెలియజేశారు పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ పేరుతో పైలాన్ కూల్చివేతకు కుట్ర జరిగిందని అన్నారు పైలాన్ కూల్చివేతే కాదు అమృత్ పనుల్లోను భారీగా అవినీతి జరిగిందని ఆయన అన్నారు పూర్తిస్థాయిలో అమృత్ తాగునీటి పథకం పూర్తి చేయకుండానే నిధులు మంజూరు చేయించారని తెలిపారు అమృత్ తాగునీటిపై సమగ్రమైన విచారణ జరిపితే విస్తు పోయే నిజాలు బయటపడతాయని అన్నారు కాంట్రాక్టర్ లక్ష్మీ శ్రీధర్ రెడ్డితో కుమ్మక్కై అమృత నిధులు కాజేశారని నొక్కి చెప్పారు లక్ష్మీ శ్రీధర్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బెంగళూరులో వ్యాపార భాగస్వాములని తెలిపారు ప్రతాప్ కుమార్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ బినామీ అని చెప్పారు నైతిక విలువలు లేని వ్యక్తి రామిరెడ్డీ ప్రతాప్ కుమార్ రెడ్డి.అని సుకుమార్ రెడ్డి.అన్నారు 10 రోజులు జైలు కూడు తిను తెలుస్తుంది అని బాధ వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే కోసం నేను 22 రోజులు జైల్లో ఉన్నానని..సుకుమార్ రెడ్డి.ఆవేదన వ్యక్తం



చేశారు ఒక్కడే బెయిల్ తెచ్చుకుని మిగిలిన వారిని వదిలేసిన ఘనత ప్రతాప్ రెడ్డిది అని ఆయన విమర్శించారు.. ఆయన ఆయన శ్రీమతి ఇద్దరూ కలిసి చక్కగా ప్లాన్ చేసుకొని నమ్మిన వాళ్లను ముగించేస్తారు. చేసిన తప్పు ఒప్పుకొని క్షమాపణ లు చెబితే అందరం కలిసి మాట్లాడుకొని కేసు పరిష్కరించుకుందాం. నాటి నిజాయితీ పరులైన నేతల బాటలో కావలి యమ్ యల్ ఎ క్రిష్ణా రెడ్డి ఉన్నారని సుకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు

# 'వారందరికీ' ఇళ్ల పట్టాలివ్వాలి

మంగళగిరి నివాస్ న్యూస్ ప్రతినిధి మంగళగిరి రూరల్ గ్రామాలలో ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివాసముంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. వివిధ రకాల ప్రభుత్వ భూములు ఇల్లు చేసుకొని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి అప్పారావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వివిధ రకాల భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ ప్రభుత్వం ఉన్న ఇబ్బందులను తొలగించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు గ్రామ పరిధిలోని నిమ్మగడ్డ రామ్మోహన్ రావు నగర్, వైయస్సార్ నగర్, కాజ గ్రామంలోని పుల్లయ్య నగర్, చిన్న కాకాని వివిధ గ్రామాల్లో వివిధ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో ఇల్లు వేసుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో చెరువు పోరంబోకు స్థలాల్లో ఇల్లు వేసుకొని నివాసముంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో సెంటు భూమి ఇచ్చిన పేదలకు నివాస ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్




చేశారు. సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి భూమిలో నైనా ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ పట్టాలిస్తానని ఇచ్చిన హామీని మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. అనంతరం ర్యాలీగా పాత తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని తాసిల్దార్ కు వినతి పత్రాలు, దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో ఆత్మకూరు వరకు సర్వే చేసి పట్టాలిస్తామని తెలియజేశారు. గ్రామాల్లో కూడా సర్వే చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి రామారావు, అధ్యక్షులు కే వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యు దుర్గారావు, కే బాబు వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన బాలక్రిష్ణానగర్ ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు..

## జిల్లా కలెక్టర్ కు సభ్యత్వ వల పరీక్ష ఉత్తీర్ణులు మరియు మత్స్య కారులు ఫిర్యాదు....


నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 సోమవారం దగదర్తి మండలం బాలక్రిష్ణానగర్ ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం జరిగిందని దీనిపై తక్షణమే విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యత్వ వల పరీక్ష ఉత్తీర్ణులు మరియు మత్స్య కారులు కలిసి సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎయిడెడ్ సొసైటీ పి అన్ ఎయిడెడ్ సొసైటీ గా మార్చి మత్స్య శాఖ అధికారులు తిమ్మిని బొమ్మినిగా చేసి గందరగోళం చేసియున్నారని చెప్పారు కలెక్టర్ చే ఎన్నికలు నిర్వహించు అధికారిని నియమించకుండా సదరు సొసైటీ ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందలేదని తెలిపారు (అన్ ఎయిడెడ్) సొసైటీ గా చిత్రీకరించి జిల్లా పాలనాధికారి ఆమోదం పొందకుండా మత్స్య శాఖ అధికారులు కనుసన్నల్లో సదరు బాలక్రిష్ణానగర్ ఫిషర్ మెన్ సొసైటీ అక్రమముగా సభ్యులు కాని వారిని



మరియు గ్రామంలో లేని వారిని సొసైటీ నిబంధనలకు విరుద్ధంగా ఆడ మనుషులు ద్వారా అక్రమ ఎలక్షన్ జరిపించిన ప్రేగు వారు తెలియజేశారు ఎన్నికలు నిర్వహించేందుకు డమ్మీ వ్యక్తిని నియమించి 2024 వ సంవత్సరంలో సదరు ఫిషర్ మెన్ సొసైటీకి 19.5.2023 న ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు ఈ తతంగం అంతా సొసైటీ మాజీ ప్రెసిడెంట్ మైపాటి రమణయ్య ఇంటిలో తిష్ట వేసి ఎన్నికలు నిర్వహించినట్లు రికార్డులు సృష్టించారని వారు ఆరోపించారు ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని గతంలో మత్స్య శాఖ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు కానీ వారు కాలయాపన చేస్తూ న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై తక్షణమే విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా పాలనాధికారి/ జిల్లా ఎన్నికల అధికారికి అర్జీ సమర్పించడం జరిగిందని అన్నారు జిల్లా కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేస్తారని వల పరీక్ష ఉత్తీర్ణులు మరియు మత్స్య కారులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వేల పరీక్షలో ఉత్తీర్ణులైన కొత్తపల్లి కౌరుగుంట మత్స్య కారులు మరియు గ్రామ నివాసి వల్లెపు రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# నూతన రైస్ కార్డులు నమోదు కార్యక్రమం

విడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం లో ఉన్న గ్రామ ప్రజలకు విజ్ఞప్తి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రైస్ కార్డుల పథకం కింద ఆరు రకాల సేవలు ఉన్నవి కోవూరునియోజకవర్గంలోని మండల ,గ్రామ ,వార్డ్ మరియు బూత్ నాయకులు మీ పరిధిలో ఉన్నటువంటి లబ్ధిదారులకు ఈ సేవలు అందేలా, అలాగే సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ మరియు వీఆర్వోల సహకారంతో నియోజకవర్గంలో ఎవరికి ఈ సేవలు పొందే విషయంలో అంతరాయం కలగకుండా చూసుకోవాల్సిన కోరుచున్నాము మీ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



# కెల్విన్ క్లెయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ




కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా ఫైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'సైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

## ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.

నివాస్ న్యూస్ సినిమా

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.